**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.14-01-2022.**

## గ్రామ/వార్డు సచివాలయాలలో పని చేస్తున్న మహిళా పోలీసు సిబ్బందిని పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు అనుసంధానం చేస్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉతర్వులకు హర్షం వ్యక్తం చేస్తూ గౌరవ సి.మ్. గారికి, డి.జి.పి. గారికి కృతజ్ఞతలు తెలియ జేస్తూ విజయవాడ సి.పి. గారిని కలసి శుభాకాంక్షలు తెలియజేసిన మహిళా పోలీసు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ/వార్డు సచివాలయాలలో పని చేస్తున్న మహిళా పోలీసులు మహిళలు, బాలల సంరక్షణలో కీలకమైన సచివాలయ మహిళా పోలీసులను కేటగిరీలుగా విభంజించి ప్రత్యేక సర్వీస్ రూల్స్ రూపొందించి మహిళా పోలీసు, సీనియర్ మహిళా పోలీసు, అసిస్టెంట్ సబ్ ఇనస్పెక్టర్(ఏ.ఎస్.ఐ), సబ్ ఇనస్పెక్టర్(ఎస్.ఐ), ఇనస్పెక్టర్ (నాన్ గజిటెడ్) వరకు పదోన్నతులు కల్పిస్తూ, వీరిని పోలీసు శాఖలో ప్రత్యేక విభాగంగా పరిగణిస్తూ ఉత్వర్వులు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా ది.14.01.2022వ తేదీన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారిని పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో గ్రామ/వార్డు సచివాలయ మహిళా పోలీసులు కలసి హర్షం వ్యక్తం చేస్తూ ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి, డి.జి.పి. శ్రీ గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్., గారికి కృతజ్ఞతలు తెలియజేయమైనది. అలాగే అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలోని స్టేషన్ ఎస్.హెచ్.ఓ.లను మహిళా పోలీసులు కలసి ఆంధ్రప్రదేశ్ గౌరవ సి.ఎమ్. గారికి, డి.జి.పి. గారికి మరియు పోలీస్ కమీషనర్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారి కార్యలంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ గారు అక్కడకు విచ్చేసిన గ్రామ/వార్డు మహిళా పోలీసులకు శుభాకాంక్షలు తెలియజేసి, పోలీస్ శాఖలో భాగస్వాములను చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైనటువంటి సౌకర్యాలను కల్పిస్తూ, ప్రమోషన్‌లను, వారి యొక్క జీతాలు మరియు సెలవులను తదితరాలను కల్పిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, గ్రామ/వార్డు మహిళా పోలీస్ క్రమ శిక్షణతో వ్యవహరిస్తూ, ప్రజలతో మర్యాదగా నడుచుకుంటూ మెరుగైన సేవలను అందించాలని, గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలలో శాంతిభద్రతలకు విఘాతం కల్గించే విషయాలను గురించి త్వరితగతిన పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం ఇవ్వాలని, గ్రామ/వార్డు సచివాలయం పరిధిలో పని చేస్తున్న మహిళా సిబ్బంది అందరూ మహిళా చట్టాలను గురించి, దిశ యాప్‌ను గురించి మహిళలకు, బాలికలకు రక్షణ కొరకు దిశ మొబైల్ యాప్ యొక్క ఆవశ్యకత దానిని డౌన్లోడ్ చేసుకునే విధానం మొదలగు విషయాలను గురించి ఇంటింటికి వెళ్ళి ఆండ్రాయిడ్ ఫోన్‌లలో డౌన్లోడ్ చేయించడం మరియు ఆ యాప్‌ను ఏవిదంగా ఉపయోగించాలో తెలియజేయడం, అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే బాల్య వివాహాలు, బాల కార్మికులు, వరకట్న వేదింపులతో బాదపడుతున్న మహిళలు, అక్రమ సారా తయారీ, విక్రయాలు మరియు గంజాయి విక్రయాలు/సేవించడం, మహిళలను వేదించడం/అసభ్యకరంగా ప్రవర్తించడం వంటి మహిళల భద్రతకు సంబంధించిన ప్రమాదకర ప్రదేశాలను మరియు వివిధ అసాంఘిక కార్యక్రమాలు, అనుమానాస్పదమైన కొత్త వ్యక్తులు, నేరస్థులు, రౌడీల కార్యకలాపాలు, దొంగలు, దొంగ సొత్తు కొనేవారు మరియు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు గురించి పూర్తి సమాచారాన్ని పోలీస్ స్టేషన్ యొక్క అధికారులకు ఇచ్చి పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావలన్నారు.

అనంతరం పోలీస్ కమీషనర్ గారు ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామ/వార్డు మహిళా పోలీసు సిబ్బంది యొక్క అనుమానాలను నివృత్తి చేసినారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారితో గ్రామ/వార్డు మహిళా పోలీసులు మాట్లాడుతూ... పోలీస్ వ్యవస్థతో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉంది అని సమాజానికి మేలు చేయడానికి ఇది మాకు ఒక మంచి అవకాశం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఈస్ట్ డి.సి.పి. శ్రీ హర్షవర్ధనరాజు, ఐ.పి.ఎస్., అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి, ఐ.పి.ఎస్., వెస్ట్ జోన్ డి.సి.పి. శ్రీ బాబురావు, ఐ.పి.ఎస్., స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి. శ్రీ సి.హెచ్.రవికాంత్, టాస్క్‌ఫోర్స్ ఏ.సి.పి.లు శ్రీ జి.వి.రమణమూర్తి, శ్రీ వి.ఎస్.ఎన్.వర్మ, దిశ పోలీస్ స్టేషన్ ఏ.సి.పి. శ్రీ వి.వి.నాయుడు, మరియు మహిళా ఎస్.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

--x--